తెలంగాణ TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

# ముచ్చట్లు

ఎడిటర్ : పొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 191 సోమవారం 19 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5


## మంకీపాక్స్‌పై ప్రధాని మోదీ

# అప్రమత్తం

### - అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** పలు దేశాల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న మంకీపాక్స్ భారత్ లోకి రాకుండా అడ్డుకునడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ఈ వ్యాధిపై ప్రపంచ దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డా.పీకే మిశ్ర నేతృత్వంలోని అధికారులతో బృందంతో ప్రధాని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులు సమీక్షించారు. మోదీ మాట్లాడుతూ.. "రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలి. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే మంకీపాక్స్‌తో 537 మంది మృతి చెందారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించింది. భారత్‌లో ఈ ఏడాది ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదు" అని తెలిపారు. ఆఫ్రికాలోని అనేక రాష్ట్రాల్లో మంకీపాక్స్ విస్తరిస్తున్న దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థను పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్‌గా ప్రకటించింది.

**కేసులను సత్వరమే గుర్తించాలి..**

కేసులను సత్వరమే గుర్తించేందుకు నిఘా పెంచాలని,

2 లో

## పేద రాజులకు

# సీఎం రేవంత్‌రెడ్డి గుడ్ న్యూస్



### - సామాన్య కార్యకర్తకు గుర్తింపు ఇచ్చారంటూ..
### - మోదీపై రేవంత్ మరోసారి ప్రశంసల జల్లు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** ప్రధాని నరేంద్రమోదీని బడే బాయ్ అంటూ సంబోధించడం ద్వారా సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు ఎదుర్కొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి మోదీపై పరోక్షంగా ప్రశంసలు కురిపించారు. హైదరాబాద్‌లో జరిగిన క్షత్రియ సేవా సమితి అభినందన సభలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన సామాన్య కార్యకర్తను గుర్తించి నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు ప్రధాని మోదీ కేంద్రమంత్రి పదవి ఇచ్చారన్నారు. ఇదే కార్యక్రమంలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కర్ణాటక రాష్ట్ర మంత్రి బోసురాజు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలందించిన బోసురాజు శాసనసభ ఎన్నికల్లో పోటీచేయకపోయినా.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయనను మంత్రిపదవితో గౌరవించి.. ఎమ్మెల్సీని చేసిందన్నారు. అలాగే 30 ఏళ్లకు పైగా బీజేపీలో ఉంటూ పార్టీ కోసం కష్టపడిన సామాన్య కార్యకర్తను కేంద్రమంత్రిని చేసిందంటూ ప్రశంసించారు. కేంద్రమాజీ మంత్రి కృష్ణంరాజుతో తనకు సన్నిహిత సంబంధం ఉందన్నారు. శ్రీనివాసవర్మ గురించి అప్పుడప్పుడు కృష్ణంరాజు తనతో ప్రస్తావించేవారన్నారు. గోదావరి జిల్లాల్లో ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లకు తీవ్ర పోటీ ఉంటుందని, పెట్టుబడి పెట్టేవారు టికెట్ల కోసం పోటీపడతారన్నారు. కానీ శ్రీనివాసవర్మ దగ్గర నిబద్ధత, శ్రమ ఉందని డబ్బులు మాత్రం లేవన్నారు. పార్టీ వేరైనా బీజేపీ శ్రీనివాసవర్మకు టికెట్ ఇచ్చిందన్నారు. టికెట్ ఇచ్చినా.. గెలవడం కష్టమని.. ప్రజలు గుర్తించి కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే నరేంద్రమోదీ శ్రీనివాసవర్మను మంత్రిని చేశారన్నారు.

**ఆ ఇద్దరూ శ్రమ జీవులే..**

క్షత్రియ సేవా సమితి అభినందన సభ కార్యక్రమంలో భాగంగా వేదికపై ఉన్న శ్రీనివాసవర్మ, బోసురాజు విధేయతకు, శ్రమకు, నిబద్ధతకు నిదర్శనమని రేవంత్ రెడ్డి

2 లో

## అలా అన్నందుకు

# కేటీఆర్‌కు బుద్ధి చెప్పాల్సిందే..



**కామారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :** బ్రేక్ డ్యాన్స్, రికార్డింగ్ డ్యాన్స్ చేసుకోండడంటూ తెలంగాణ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బుద్ధి చెప్పాల్సిందే అంటూ ఎంపీ సురేశ్ కుమార్ షెట్కార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న అక్కచెల్లెమ్మలపై కేటీఆర్ నీచమైన వ్యాఖ్యలు చేశారంటూ ఆయన మండిపడ్డారు. ఎంపీగా గెలిచిన తర్వాత మొట్టదిసారి కామారెడ్డికి సురేశ్ షెట్కార్ వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సురేశ్ షట్కార్‌కు ఘనస్వాగతం పలికి సన్మానం చేశారు.

## రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు

# లేఖ రాసిన కేటీఆర్...



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో రైతు రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. రూ.40వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారని, కానీ రూ.17వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. సీఎం మాటలకు, క్షేత్రస్థాయిలో వాస్తవాలకు మధ్య స్పష్టమైన తేడా ఉన్నట్లు ఆయన చెప్పారు. రైతులందరికీ రుణమాఫీ అంటూ వారిని నట్టేట ముంచారని ఆగ్రహించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారం రైతులకు ఇచ్చిన మాటను రాహుల్ గాంధీ నిలబెట్టుకోవాలని అన్నారు.

**వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే..**

ఎన్నికలకు ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రూ.2లక్షలు మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అందరికీ మాఫీ అమలు చేయాల్సి

2 లో



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై

# బండి సంజయ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ వ్యవహారంపై హాట్ హాట్ కామెంట్స్ చేశారు. విలీనం, పొత్తులు గంగలో కలవనీయండని అన్నారు. వాటితో ప్రజలకేం సంబంధం? అని అన్నారు. ఇదే అంశంపై ఇటీవల విపరీతమైన ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం నాడు మీడియాతో మాట్లాడారు కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ అగ్ర నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందన్నారు. అవినీతి పార్టీ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు.ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక రైతులు కాంగ్రెస్ దిష్టి బొమ్మలు కాల్చేస్తున్నా పట్టించుకోరా? అని కేంద్రమంత్రి బండి సంజయ్ నిలదీశారు. రుణమాఫీ సహా 6 గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ విలీన డ్రామాలను తెరమీదకు తీసుకువస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న డ్రామా ఇది అని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా? అని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల్లో రూ. 40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి.. బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు కేటాయించి.. చివరకు రూ. 17 వేల కోట్లు

2 లో

# అలాంటి వారిని ఉరితీసినా తప్పులేదు : ఎంపీ ఈటల

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** డాక్టర్లపై దాడులు జరగకుండా పటిష్ఠమైన చట్టాలు తీసుకురావాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జూనియర్ మహిళా డాక్టర్‌పై హత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ)తెలంగాణా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన, ర్యాలీలు నిర్వహించారు. ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టారు. నగర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేసే డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు వందలాది మంది నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా ధర్నా చౌక్‌కు వచ్చి నిరసన తెలిపారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మల్కాజిరి ఎంపీ ఈటల రాజేందర్, పీఓడబ్ల్యూ అధ్యక్షురాలు వి.సంధ్య, పీడబ్ల్యూ అధ్యక్షురాలు ఝాన్సీ, ఐఎఫ్టీయూ నాయకురాలు అరుణ తదితరులు హాజరై వైద్యులకు మద్దతు తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. చట్టాలను సవరించి అయినా మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని బహిరంగంగా ఉరితీసినా తప్పులేదన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.కాళీప్రసాదరావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ విజయారావు. ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ ఆర్ కే యాదవ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ దయాళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక




# సంపాదకీయం

## కూటమి ఫస్ట్ బడ్జెట్ అపుడే...మెరుపులు ఎన్నో !

ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయి బడ్జెట్ ని ప్రవేశపెట్టలేదు అన్నది తెలిసిందే. జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు.ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ నే ప్రవేశపెట్టలేకపోయింది అంటే దాని కంటే బాడ్ ఇమేజ్ వేరొకటి ఉండదని అంటున్నారు. అందుకే బడ్జెట్ ని మరో ఆరు నెలలకు పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు. వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పంపాలని కూడా అందుకే కోరారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే బడ్జెట్ కోసమే చంద్రబాబు తాజాగా ఢిల్లీ వెళ్లారని అంటున్నారు. కేంద్రం చేసే సాయం కనుక కచ్చితంగా అవగాహన లోకి వస్తే బడ్జెట్ లో కొత్త మెరుపులు మెరిపించవచ్చు అని ఆలోచిస్తున్నారు. ఈసారి బడ్జెట్ ని ఎలా తీర్చిదిద్దాలి ఏఏ అంశాలను ప్రాధాన్యతలుగా తీసుకోవాలి అన్న దాని మీద చర్చించేందుకు రాష్ట్ర కేబినెట్ ఈ నెల 28న మీట్ అవుతుందని అంటున్నారు. ఇక ఈ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు అని అంటున్నారు. ఈ ఏడాదిలోగా సూపర్ సిక్స్ హామీలు ఎన్ని నెరవేర్చగలం అన్నది కూడా స్టడీ చేస్తున్నారు. ఈ దసరా నాటికి ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పించాలని ఆలోచిస్తున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలెండర్లను ఏడాదికి మూడు అన్నవి కూడా కేంద్ర సాయంతో అమలు చేయడం కోసం చూస్తున్నారు. అదే విధంగా రైతు భరోసాని ఏకంగా సంక్రాంతికి మార్చి ఇవ్వాలని చూస్తునారు. సంక్రాంతి రైతుల పండుగ కాబట్టి సెంటిమెంట్ కూడా వర్కౌట్ అవుతుందని యోచిస్తున్నారు. అలాగే మరో నాలుగైదు నెలలకు ఆ హామీ అమలు చేయడం ద్వారా భారాన్ని అప్పటికి మోయగలిగే స్థితికి ఏపీ ఖజానా రావచ్చు అని అంచనా వేస్తున్నారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం తొలిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ లో అమరావతి రాజధాని హైలెట్ గా ఉండబోతోంది అని అంటున్నారు. అమరావతి రాజధానికి ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల రుణాన్ని అందించేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదముద్ర తెలిపిన సంగతి తెలిసిందే. ఆ నిధులతో ఒక స్టేజ్ దాకా అమరావతిని తేవచ్చు. దాంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు కేంద్రం సైతం అంగీకరిస్తున్న నేపథ్యం ఉంది. ఏపీ ప్రభుత్వం తన పలుకుబడితో పెట్టుబడులను ఎటూ ఆహ్వానిస్తోంది. అలాగే చాలా సంస్థలకు భూములను కూడా ఇస్తోంది. దాంతో అమరావతి రానున్న మూడు నాలుగేళ్లలో ఒక రూపునకు షెపునకూ వస్తుందని అంటున్నారు. ఈ విషయాలనే అడ్జేట్ లో చెప్పడం ద్వారా ఏపీ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తిస్తారు అని అంటున్నారు. అలాగే చంద్రబాబు తాజా ఢిల్లీ పర్యటనలో పోలవరం నిధులకు సంబంధించి కూడా ఒక క్లారిటీ వచ్చింది అని అంటున్నారు. తొందరలో కేంద్ర కేబినెట్ సమావేశమై పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి సవరించిన అంచనా వ్యయనికి ఆమోదముద్ర వేస్తే ఇక నిధుల వరద పారుతుందని అంటున్నారు. ఆ విషయంలో కూడా ఒక అవగాహన వస్తే బడ్జెట్ లో దానిని కూడా పెట్టి పోలవరం ఎపుడు పూర్తి చేస్తామో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పనుంది అని అంటున్నారు. మొత్తానికి చూస్తే కూటమి బడ్జెట్ కాస్తా లేట్ అయినా లేటెస్ట్ గా అనేక సంచలనాలతోనే ఉంటుందని అంటున్నారు. సెప్టెంబర్ లో బడ్జెట్ సెషన్ కోసం ఇపుడు కూటమి సర్కార్ గట్టి కసరత్తునే చేస్తోంది అని అంటున్నారు.

## ఈ నెల 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## భారతీయ సంప్రదాయంలో తోబుట్టువుల ప్రేమకు రక్షాబంధన్ ప్రతీక

### -మాజీ ఎంపీ నామ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా రాఖీ నిలుస్తుందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు నామ నాగేశ్వరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ల అనుబంధం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానుబంధాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అక్కా చెల్లమ్మలందరికి రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల కోసం బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జిఐవో) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ శాఖ అధ్వర్యంలో ఆదివారం నాడు ఉర్ద్దా ఘుర్ షాదీ ఖానా నుండి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం నిర్వహించిన సమావేశం గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రిజినల్ ఆర్గనైజర్ హఫ్సా మేహ్విన్ మాట్లాడుతూ కలకత్తాలో డాక్టర్ మౌమిత అర్ధరాత్రి 36 గంటల వరకు కష్టపడి డ్యూటీ చేసి నిద్రపోతున్న సమయంలో తెల్లవారుజామున మూడు గంటల సమయంలో సంజయ్ రాయ్ అనే దుర్మార్గుడు సభ్య సమాజం తలదించుకొనే విధంగా దారుణంగా అత్యాచారం చేసి దయ కరుణ, జాలి లేకుండా ముక్క ముక్కలుగా చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళలకు రక్షణ లేకపోవడం ముఖ్యంగా మహిళా ఉద్యోగులు డాక్టర్లకి రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అనంతరం జిఐవో పట్టణ అధ్యక్షురాలు మాట్లాడుతూ ఖదిజతుల్ కుబ్రా దేశంలో నిర్భయ తరువాత దిశ తర్వాత అత్యంత దారుణమైన సంఘటన భారతదేశంలో జరగడం సభ్య సమాజాన్ని తలదించుకునే పరిస్థితిని తీసుకువచ్చిందని,ఇటు వంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తులను నడిరోడ్డులో ఉరితీసి గుణపాఠం చెప్పాలని అటువంటి చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ సీమా నాజినీన్, క్యాంపస్ ఆర్గనైజర్ షిఫ్రా , దావా ఆర్గనైజర్ అస్కియ అసఫ్, హలీమ, హఫ్సా సాదియ , షిఫా, నాహియ, ఫరీన అఫ్రీన్, అఫ్రీన్ జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫీయ అన్జుమ్ నస్రీన్ , హాజిరా, సీమ, సుమయ్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## డ్రగ్ అవేర్నెస్ 4కె రన్ లో పాల్గొన్న వేలేరు గురుకుల విద్యార్థులు

వేలేరు,తెలంగాణముచ్చట్లు :మండలకేంద్రంవేలేరు లోని తెలంగాణ గురుకుల పాటశాల, కళాశాల విద్యార్థులు ఆదివారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ జూ ఆధ్వర్యంలో హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి అదాలత్ సెంటర్ వరకు ఏర్పరచిన డ్రగ్ అవేర్నెస్ 4కె రన్ లో వేలేరు ఎస్సై ఏ సురేష్ చొరవతో విద్యార్థులు పాల్గొన్నారు. వీరితోపాటు వేలేరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్

మాత్రమే మాఫీ చేస్తారా? అని కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసాలకు ప్రజలకు అర్థమయ్యాయని తెలిసే ఈ విలీన డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. కాగా, గత రెండు రోజుల నుంచి బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని కాంగ్రెస్ నేతలు.. లేదు లేదు కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం అవుతుందని బీజేపీ నేతలు వరుస ప్రకటనలు చేస్తూ పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నారు. మరోవైపు.. చిల్లర ప్రచారాలు మానుకోవాలంటూ బీఆర్ఎస్ ముఖ్య నేతలు వార్నింగ్ ఇస్తున్నారు. మరి ఎవరి ప్రకటన ఎంత నిజమనేది తెలియాలంటే ఎదురు చూస్తూ ఉండాల్సిందే.

## రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు లేఖ రాసిన కేటీఆర్...

ఉండగా.. అనేక షరతులు పెట్టి కేవలం 40శాతం మందికి మాత్రమే మాఫీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది అన్నదాతల తరఫున లేఖ రాస్తున్నట్లు ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. వేల కోట్లు రైతులకు ఇచ్చామని గర్వంగా చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. అనేక షరతులు పెట్టి అన్నదాతల ఖాతాల్లో నగదు ఎందుకు జమ చేయలేదని ప్రశ్నించారు. సీఎం మాటలకి క్షేత్రస్థాయి వాస్తవాలకు చాలా వ్యత్యాసం ఉందని చెప్పారు. కచ్చితంగా వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే అని లేఖలో డిమాండ్ చేశారు.

**రైతులు రోడ్డెక్కారు..**

రుణమాఫీ కాని లక్షల మంది రైతన్నలు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని, వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటకు రాహుల్ గాంధీ కట్టుబడి అర్హులైన అన్నదాతలందరికీ మాఫీ చేయాలని లేఖలో డిమాండ్ చేశారు. లేకుండా బాధితుల తరఫున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం ఉద్ధృతం చేస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ హెచ్చరించారు.

## పేద రాజులకు సిఎం రేవంత్‌రెడ్డి గుడ్ న్యూస్

తెలిపారు. సిద్ధాంతపరంగా ఇద్దరి మధ్య వైరుద్యాలు ఉన్నా నిబద్ధతలో మాత్రం ఆ ఇద్దరికీ సారుప్యత ఉందన్నారు. ఇద్దరూ క్షత్రియ సామాజికవర్గం నుంచి రావడం, వేదికపై ఉండటం ద్వారా భవిష్యత్తు తరాలకు చక్కటి సందేశం వెళ్తుందన్నారు. కష్టపడి నిబద్ధతతో పార్టీ కోసం పనిచేస్తే పదవులు వస్తాయనడానికి ఉదాహరణగా శ్రీనివాసవర్మ, బోసురాజు వేదికపై ఉండటం సంతోషకరమన్నారు. కేంద్రమంత్రి పదవి ప్రకటించగానే శ్రీనివాసవర్మకు తాను స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపానని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇలాంటి సంఘటన ద్వారా కార్యకర్తల్లో విశ్వాసం పెరుగుతుందని, కష్టపడి పనిచేస్తే అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంటుందన్నారు.

**క్షత్రియలకు చట్టసభల్లో ప్రాధాన్యత..**

తెలంగాణలో క్షత్రియులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయ చైతన్యం ఉండి.. రాజకీయాల్లో రాణించాలనే ఆలోచన ఉన్నవారిని ప్రోత్సహించాలని క్షత్రియ సేవా సమితి నాయకులకు సూచించారు. పార్టీలో పదవులు ఇస్తామని.. ఆ తర్వాత టికెట్లు ఇస్తామన్నారు. క్షత్రియ సామాజిక వర్గం నుంచి ప్రతినిధులుగా ఎవరిని కాంగ్రెస్ పార్టీలో పెట్టాలనుకుంటున్నారో వారి జాబితా ఇస్తే వాళ్లందరినీ నాయకులుగా తయారుచేసి.. రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామన్నారు.

## మంకీపాక్స్‌పై ప్రధాని మోదీ అప్రమత్తం

సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ఆదేశించారు. ముందస్తు రోగ నిర్ధారణ కోసం టెస్టింగ్ ల్యాబ్స్‌ని సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం 32 ల్యాబ్‌లను పరీక్షల కోసం రెడీ చేశారు. వ్యాధిని అడ్డుకోవడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. మంకీపాక్స్ లక్షణాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఆదివారం బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ పోరాట తెగువ అసామాన్యమైనదని కొనియాడారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌడ కులాల వారికి తాటి బెల్లం తయారీకి, తాటి చెట్లు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా నాటుటకు, మహిళా శక్తి సంఘాల ద్వారా తాటి బెల్లం విక్రయాల గురించి మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకంగా సాగేందుకు పలు సూచనలు చేశారు. కాటమయ్య రక్ష పథకం ద్వారా గౌడ కులస్తులకు రక్షణ కిట్స్ అందించడం మరియు శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు , కె. గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ, జె. రమేష్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ. , పాసిని వెంకన్నగౌడ్ , బి. రవి గౌడ్ , ఇజ్జగాని రవి గౌడ్, కొదుమురి సత్యనారాయణ, బొర్రా జయమ్మ , మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి రాఖీ శుభాకాంక్షలు

## - మహిళలను మహారానులుగా చూడటమే ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యం -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మ కు ఇందిరమ్మ రాజ్యం లో ఏర్పడినహా ప్రజా ప్రభుత్వం పెద్దన్నగా అండగా ఉంటుందని తెలిపారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా ...వారి రక్షణే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందు మహిళలకు మాట ఇచ్చినట్టుగా అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా పథకాన్ని ప్రారంభించిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను మహిళలకు అందిస్తున్నదనీ చెప్పారు. అదే విధంగా డ్వాక్రా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి ఈ ఐదు సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలు లక్ష కోట్ల రూపాయలు అందిస్తామన్నారు. మహిళలను మహాలక్ష్మి గా మా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటామని, రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీ సోదరీమణులకు రాఖీ శుభాకాంక్షలు చెప్పారు.

# తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

## -జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీని పరిపాలించిన మొఘలులను ఎదిరించడమే కాకుండా, గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని జిల్లా రెవెన్యూ అధికారిణి లకారం ట్యా%శీ%క్ బండ్ వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సర్దార్ సర్వాయి పాపన్న వీరగాథలను జానపద పాటలు, బుర్రకథల రూపంలో తెలంగాణ ప్రజలు పాడుకొని చైతన్యం పొందారన్నారు. నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శమని, వారిని స్మరించుకుంటు, వారి ఆశయాలను కొనసాగించాలని జిల్లా రెవిన్యూ అధికారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్, దూసరి శ్రీరాములు గౌడ్, కుమిలి శ్రీనివాసరావు, గాలి ఆంజనేయులు, ఆర్జేసి కృష్ణ, కూరాకుల నాగభూషణం, మామిడి వెంకటేశ్వర్లు, మూడు ముంతల సంగరాజు, అమరగాని వెంకన్నగౌడ్, బిచ్చాల తిరుమలరావ్ గౌడ్, బోడపట్ల సుదర్శన్ గౌడ్, గాలి అంజయ్య, మార్కం లింగయ్య గౌడ్, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, లింగాల రవికుమార్, గోపగాని శంకర్ రావు, గద్దె వెంకట్రామయ్య, పి. విజయ్ కుమార్, వల్లెపు సోమరాజు, బట్టిపల్లి వెంకటేష్ గౌడ్, పిండిప్రోలు రామ్మూర్తి, బండి నాగేశ్వరరావు, డా. సురేందర్ గౌడ్, మందా రామారావు, వి. నిరోషా, ఎస్కె. సకీనా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్యను ఖండిస్తున్నాం

## -ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో ఖమ్మం జిల్లాలోని ప్రెస్క్లబ్లోలి వారు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్యను తాము ఖండిస్తున్నామని ప్రస్తుతం డాక్టర్లు చేస్తున్న విధుల బహిష్కరణ ర్యాలీని తాము పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో డాక్టర్స్ ఏ నిర్ణయం తీసుకున్న తామంతా వారికి సపోర్ట్ గా ఉంటూ వాళ్లతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కేసును తప్పుదోవ పట్టించే విధంగా అక్కడే కొందరు వ్యక్తులు ప్రయత్నించారని అయితే హైకోర్టు ఈ విషయమై సంబంధిత అధికారులకు చివాట్లు పెట్టి సిబిఐకి కేసును లిఅప్పగించిందని ఈ విషయంలో అక్కడి సీఎం మమతా బెనర్జీ గవర్నమెంట్ ఫెయిల్ అయిందని, మమత బెనర్జీ రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పత్రిక ముఖంగా ఆయన తెలియజేశారు. అసలైన నిందితులను తప్పించడానికి కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తాము ర్యాలీని నిర్వహించబోతున్నట్లుగా పేర్కొన్నారు. త్వరలో తమ బృందం కలకత్తా వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి పరామర్శించి, ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తమ బృందం కలకత్తా వెళ్లబోతున్నట్లుగా వెళ్లేముందు ప్రెస్ కు తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగ్గాల వెంకటేశ్వర గుప్తా న్యాయవాదా పరిషద్ ఖమ్మం, డిస్ట్రిక్ట్ సెక్రటరీ తాళ్లూరి దిలీప్ చౌదరి , సహస్ర వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ , పసుపులేటి శ్రీనివాస్ ,మాజీ పబ్లిక్ ప్రాసెక్యూటర్ రుద్రాక్ష దుర్గారని , విస్తరణ హిందూ పరిషద్ ఉమెన వింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.


# కొడుకు పుట్టినరోజు సందర్భంగా తండ్రి రక్తదానం

## - చేయూత అనాధ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా రాజనగరం గ్రామం చెందిన వడ్లకొండ సంజీవ దంపతుల వారి కొడుకు క్రియాన్స్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి చేయూత అనాథ ఆశ్రమంలో 50 మంది పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది. అదేవిధంగా రక్తదానం చేసాడు. తండ్రి సంజీవ్ మాట్లాడుతు.. జీవితంలో రెండు గొప్పదానాలు అవి అన్నదానం మరియు రక్తదానం ఒకటి సాటి మనిషి కడుపు నింపితే రెండవది సాటి మనిషి ప్రాణాలు నిలబెడుతుంది అన్నారు.ఇలా అందరికీ ఆదర్శంగా చేసినందుకు స్నేహితులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ప్రశంసలు కురిపించారు.

# కృష్ణవేణి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, రక్షాబంధన్ అంటే అన్నా చెల్లెల అనురాగానికి ప్రతీకగా నిలుస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అప్పులబాధతో యువ కౌలు రైతు ఆత్మహత్య

వేలేరు, తెలంగాణ ముచ్చట్లు : వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన యువ కౌలు రైతు దామెర అనిల్ కుమార్ ( 31 ) పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి ఎంజిఎంలో చికిత్స పొందుతూ మరణించిన విషాధకర సంగటన శనివారం రాత్రి చోటుచేసుకంది. మృతునితల్లి దామెర కోమల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన వివరాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై ఏ సురేష్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వేలేరు, తెలంగాణ ముచ్చట్లు : మండలంలో మల్లి కుదుర్ల గ్రామానికి చెందిన కత్తి సుధాకర్-సరిత దంపతుల కుమార్తె సందీప్త, ప్రశాంత్ గౌడ్ ల వివాహం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ సోడాష్ పల్లిలో జరిగింది. ఇట్టి వివాహానికి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోధల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి బాల్లే వెంకటేశ్వర్లు, వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కత్తి సంపత్ , కూడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి , మాజీ వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ , మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్, పల్లె రాజిరెడ్డి, నిరంజన్ రెడ్డి , లక్ష్మణ్ నాయక్ ,కత్తి దయాకర్ ,వెంకటేష్ ,కుమార్ యాదవ్ , ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కులతత్వాన్ని ఎఫ్ ఆర్టీఐ సహించదు: ప్రత్తిపాటి

### -నిజాయితీ కి పెద్ద పీట
### -సీటిల్మెంట్ల్లు కు దూరం

తుళ్ళూరు,తెలంగాణ ముచ్చట్లు : ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో కులతత్వాన్ని సహించబోమని జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ కార్యకర్తలకు హిత బోధ చేశారు. శనివారం ఏపీ రాజధాని అమరావతి లోని తుళ్ళూరు విచ్చేసిన ఆయన విలేఖర్లతో మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య తన పేరు కు రెడ్డి ఉన్న తోకను తీసివేసి,తన ఆస్తి అంతా ప్రజలకు ఇచ్చి, పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసించు కున్న దళిత మహిళను వివాహమాడి కులరహిత సమాజానికి నాంది పలికి సుందరయ్య గా చరిత్రలో ,ప్రజల హృదయాల్లో నిలిచారని చెప్పారు. 216 దేశాల్లో ఒక్క భారత దేశంలో మాత్రమే కుల వ్యవస్థ ఉందని, కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని చంద్రమోహన్ పిలుపు నిచ్చారు. నీతి నిజాయితీ గల వారికి ఎఫ్ ఆర్టీఐ లో మంచి స్థానం కల్పిస్తామన్నారు. సెటిల్ మెంట్లు కు ఎఫ్ ఆర్టీఐ దూరంగా ఉంటుందని, ఎవరైనా ఉంటే వారి వివరాలు పోలీసులకు తెలిపి సంస్థ నుండి బహిష్కరిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

## వరద నీరు ప్రవాహం సజావుగా సాగేలా చూడాలి





మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనులు వెంటనే పూర్తిచేసి వరద నీరు ప్రవాహం సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పెడన మండలంలోని లజ్జబండ మురికి కాలువలో 7 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న పూడిక తీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొంకిపూడి లోని లజ్జబండ మురికి కాలువ 15 వ కిలోమీటర్ల వద్ద పంటు మీద ప్రోక్లైనరుతో జరుగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. రేఖా చిత్రం పరిశీలించి లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూడిక తీత లెవలింగ్ పరికరాలను కూడా స్వయంగా పరిశీలించి ఎలా నీటి లోతు వివరాలను చూస్తారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందమూరు లోని లజ్జబండ మురికి కాలువ 7 వ కిలోమీటర్ వద్ద ఇదివరకే జరిగిన పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. కాలువ గట్టు పైన వేసిన పూడికను గమనించారు. అక్కడ ఉన్న పూడికను బయటికి తోడే రెండు డ్రెడ్జర్ వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి, డిఈ ఈ మురళి పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉప రాష్టపతి జగదీప్ దన్కర్ దంపతులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి





రేణిగుంట, తిరుపతి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : నేటి శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి 9.35 గం.లకు చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మినిస్టర్ ఇన్ వెయిటింగ్ గా నామినేట్ చేయబడిన దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష తదితర అధికారులు ప్రజాప్రతినిధులు భారత ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంత రం భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మరియు స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు 9.58 గం.లకు హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు. వీరి వెంట మంత్రి వర్యులు ఆనం రామ నారాయణరెడ్డి మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో ఉప రాష్ట్రపతి వెంట హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు.

## శ్రీశైలంలో భక్తుల కోరిక మేరకు ఆగస్టు 18 మరియు 19వ తేదీలలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం

శ్రీశైలం,తెలంగాణ ముచ్చట్లు : శ్రావణమాసోత్సవాల లో భక్తులరద్దీకారణంగా ఆగస్టు 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అనగా 5 రోజులపాటు శ్రీస్వామివారి స్పర్శదర్శ నాన్నిపూర్తిగా నిలుపుదల చేసి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించాలని గతంలో నిర్ణయించడం జరిగింది. తదనుగుణంగా గత మూడు రోజులుగా ( 15.08.2024 నుండి 17.08.2024 వరకు) భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది. కాగా భక్తుల కోరిక మేరకు రేపు (18.08.2024) మరియు మరుసటి రోజు (19.08.2024) శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని కూడా కల్పించాలని నిర్ణయించబడింది. ఈ రెండు రోజులు నిర్దిష్ట సమయాలలో నాలుగు విడతలుగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. మొదటి విడతలో ఉదయం గం. 6. 45 నుంచి గం. 8.30 వరకు, రెండవ విడతలో మధ్యాహ్నం గం.12.00ల నుంచి మధ్యాహ్నం గం.1.30 వరకు, మూడవ విడతలో రాత్రి గం.8.00 నుంచి గం.9.00ల వరకు, తిరిగి చివరి విడతగా రాత్రి గం.10.00ల నుంచి గం.11,30ల వరకు భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే భక్తులు స్వామివార్ల స్పర్శదర్శనం కెట్లను కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే పొందవలసి ఉంటుంది. ఈ స్పర్శదర్శనం టికెట్లను లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా పొందవచ్చు. దేవస్థానం అధికారిక వెబ్ సైట్ www.srisailadeva sthanam.org ద్వారా ఈ టికెట్లను పొందవలసి ఉంటుంది. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలియజేయుచున్నాము. గతంలో నిర్ణయించినట్టుగానే ఈ రెండు రోజుల లో(18.08.2024 మరియు19.08.2024) శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జితఅభిషేకాలు, సామూహిక అభిషేకాలు మరియు ఆర్జిత కుంకుమార్చనలకు అవకాశం ఉండదు.




## వైద్యురాలి పై ఆత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### - మౌనిత కుటుంబానికి న్యాయం చేయాలి
### - శిక్షలు వేయడంలో జాప్యం చేయడం వల్లే నేరాలు పెరుగుతున్నాయి
### - జిల్లా మహిళా సాధికారిక కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: కోల్కతాలో ఐదు రోజుల క్రితం వైద్యారాలిపై అత్యాచారం,హత్య ఘటనను వనపర్తి జిల్లా మహిళా సాధికారిక కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ,విద్యార్థిని మౌనిత కుటుంబానికి న్యాయం చేయాలని శ్రీవాణి డిమాండ్ చేశారు. నిందితులకు శిక్షలు వేయడంలో జాప్యం జరగటం వలన నేరాలు అధికంగా పెరిగిపోతున్నాయని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ఎలా అయితే పోలీసులకు,లాయర్లకు , ప్రభుత్వ ఆఫీసర్లకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారో అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లకు మరియు ప్రభుత్వ శాఖలకు అనుసంధానంగా 24/7 విధులు నిర్వహించే ప్రతి శాఖకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన టిడిపి నేతలు

### -రుద్రవరం లో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారికి అండగా నిలిచి నిత్యావసర సరుకులను అందించిన టిడిపి నేతలు



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి అండగా నిలవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు వితరణ అందించిన టిడిపి నేత గుమ్మడి అశ్విని. బుధవారం అర్ధరాత్రి రుద్రవరం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిలిచిన కుటుంబానికి చలించిన టిడిపి నేత అశ్విని సంఘటన సమాచారాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నిలవాలని ఆదేశించగా పార్టీ ఆదేశాల మేరకు కుటుంబాన్ని పరామర్శించి పరిస్థితిని తెలుసుకొని నిత్యావసర సరుకులు అందించారు. ఏ సహాయం కావాలన్నఅండగా ఉంటానని, అందుబాటు లో హామీ అందించడంతో అశ్విని కి గ్రామంలోని సీనియర్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు అగ్ని ప్రమాద బాధితులు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నేతలు మాజీ సర్పంచ్ నీలం వెంకట రామ కృష్ణ, గుమ్మడి కిరణ్ కుమార్, గోట్రు. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# మావుళ్ళమ్మ అమ్మవారికి.. పది గ్రాముల బంగారం విరాళం




భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శనివారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి భీమవరం కి చెందిన పెన్మెత్స వెంకట రవీంద్రరాజు ఆదిలక్ష్మి దంపతులు పది గ్రాముల బంగారం విరాళంగా సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించి ప్రసాదాలు అందచేసినారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

# కల్వర్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు : నరసాపురం పట్టణం మెయిన్ రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సిసి కల్వర్ట్ పనులను శనివారం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనులను సరైన సమయంలో, నాణ్యతా లోపం లేకుండా, సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేగాక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట జనసేనపార్టీ పట్టణం అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గుబ్బల మార్రాజు, ఆకన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ఘటనపై డాక్టర్ల నిరసన




ఉండి, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పిఎల్ సునంద ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ నుంచి ఉండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్లో నైట్ డ్యూటీ లో ఉన్న డాక్టర్ మౌమిత పై జరిగిన హత్యను ఖండిస్తూ హంతకులను వెంటనే శిక్షించాలని, బాధితులకు న్యాయం చెయ్యాలి అని నినాదించారు. అన్నిరంగాల్లో కల్లా వైద్యరంగం గొప్పదని ప్రజలకు సేవ చేసే ఆలోచన తో డాక్టర్లు అవుతారని అలాంటి డాక్టర్లను రక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని, వైద్యం చేసే ప్రాంతంలోనే రక్షణ లేకపోతే డాక్టర్ల మనుగుడికే ఇబ్బందని సొసైటీలో అందరూ కూడా వైద్యుల పట్ల గౌరవం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఎల్ సునంద, హాస్పిటల్ సిబ్బంది కృష్ణ కుమార్, ఏప్సీ కుమారి, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా.. కుట్టు మిషన్ లు పంపిణీ





భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముగింపు సందర్భంగా క్విట్ ఇండియా అమరవీరుల స్తూపం వద్ద, స్మృతి వనంలో వసుధ ఫౌండేషన్, మానవతా భీమవరం మండల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉపాధిగా కుట్టు మిషన్ లు భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సాంఘిక సేవా సంస్థలు వసుధ ఫౌండేషన్, మానవతా సంస్థల సేవలు అభినందనీయం అన్నారు. మానవతా సంస్థ అధ్యక్షులు పూనారామం మాట్లాడుతూ శిక్షణ పొందిన ముగ్గురు మహిళలకు వసుధ ఫౌండేషన్ మూడు కుట్టు మిషన్లు , మానవతా సంస్థ దాతలు కొత్తపల్లి కోదండ రామరాజు, చింతలపాటి రామకృష్ణరాజు, సాగి వెంకట కృష్ణంరాజు మూడు కుట్టుమిషన్లు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ట.ణ్యా%.సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి, వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, ఇందుకూరి ప్రసాదరాజు, బుద్ధరాజు వెంకటపతి రాజు, వేమూరి రాంబాబు, కార్మూరి నరసింహమూర్తి (బాబు), కె.వి.ఎస్.ఎన్. రాజు, గ్రంధి ప్రసాద్, జి. జేమ్స్, చాన్ బాషా, సీతారామరాజు, అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# భీమవరంలో ఏపీయుడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం

## సీనియర్ పాత్రికేయులు జె. వెంకటేశ్వరరావుకి సన్మానం



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే ) 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో 68వ ఆవిర్భావ దినోత్సవం సిఐటియు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జె. వెంకటేశ్వరరావు ని సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.ఎస్ సాయిబాబా హాజరయ్యారు. అధ్యక్షత వహించిన భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె.వి ప్రసాద్ మాట్లాడుతూ 1957 ఆగస్టు 15న ఆవిర్భావ దినోత్సవం జరిగిందని, అప్పటినుంచి అంచులంచెలుగా అభివృద్ధి చెందుతూ, నేటికి 67 సంవత్సరాలు పూర్తి చేసుకుని 68వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని తెలిపారు. మరో సీనియర్ పాత్రికేయులు ఎర్రం శెట్టి గిరిజాపతి మాట్లాడుతూ జె. వెంకటేశ్వరరావు జేవియర్ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేలమంది జర్నలిస్టులు ఆయన శిష్యులేనని కొనియాడారు. అప్పట్లో విలువలతో కూడిన జర్నలిజం ఉండేదని ఇప్పుడు అది కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత సరైన జర్నలిజన్నీ తీసుకురావాలని హితవు పలికారు. సీనియర్ పాత్రికేయులు జె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1979లో ఈనాడు లో ప్రారంభమైన నా జర్నలిజం అనేక మలుపులు తిరుగుతూ చివరికి భీమవరంలోనే అస్త్రం సాయంకాల దినపత్రికలో ఎడిటర్ గా పనిచేశానని, అప్పట్లో వార్తలు సేకరించడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చేదని ఇప్పుడు ఎక్కడికి వెళ్ళకుండానే చేతిలో చరవాణి ఉంటే చాలు వార్తలు వచ్చేస్తున్నాయని, బాధితులు వాళ్లే స్వయంగా తీసి పంపిస్తున్నారని ఇప్పటి విలేకరులకు చాలా సౌలభ్యంగా ఉందని తెలిపారు. జర్నలిస్టు సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు వి. సాయి బాబా, సీనియర్ పాత్రికేయుడు ఎర్రంశెట్టి గిరిజాపతి, ప్రధాన కార్యదర్శి కమ్మిల హనుమంతరావు, కోశాధికారి జి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు బొక్కా రామాంజనేయులు (నాని), ఆది నిమ్మల, కార్యవర్గ సభ్యులు కె. మధు భాస్కర్, రాజశేఖర్, టి. అయ్యప్ప, విసివి అయ్యప్ప, ఎన్. నాగరాజు, కే. తేజా రావు పాల్గొన్నారు.

# కంప్యూటరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



పాలకొల్లు, తెలంగాణ ముచ్చట్లు : శనివారం పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీలో అకౌంట్స్, ఆడిట్ అభ్యంతరాలు తదితర విషయాలపై సమీక్షించి, జరుగుతున్న కంప్యూటరైజేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో ఉన్న 122 సంఘాలు ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను గడువులోగా వేగంగా చేపట్టాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో రికార్డులు మాన్యువల్ గా ఉండగా, సంఘాల్లో మెంబర్షిప్, లోన్, తదితర అన్ని రికార్డులను కంప్యూటరైజేషన్ పూర్తి చేయడం చేయాలన్నారు. జిల్లాలోని పరపతి సంఘాలకు డిసిసిబి ఫైనాన్స్ చేయడం జరుగుతోంది. నాలుగు స్థాయిల్లో కంప్యూటరైజేషన్ చేపట్టాల్సి ఉండగా, సంఘాల్లో ప్రస్తుతం డేటా క్యాప్చర్ టూల్ స్థాయిలో కంప్యూటరైజేషన్ జరుగుతోందని, కేటాయించిన గడువులోపు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసి పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు మంజూరు, డిపాజిట్స్, ఇన్వెస్ట్మెంట్స్, తదితర వాటికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ఇందుకోసం అధికారులంతా అప్రమత్తంగా పనిచేయాలన్నారు. సంఘాలు ఉత్తమ పనితీరు కనబరిచేలా వేగంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు, డిసిసిబి జనరల్ మేనేజర్ మాధురి, పర్సన్ ఇంచార్జ్ విజయలక్ష్మి, బ్యాంకు సూపర్వైజర్ ప్రవీణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు సంబంధించి ఈ-పంట నమోదును సెప్టెంబర్ 20 నాటికల్లా పూర్తిచేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు : శనివారం పచ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ-క్రాప్ నమోదు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ఈ-పంట నమోదును సెప్టెంబర్ నెల 20 నాటికి కల్లా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాల నమోదుతోనే పంట సాయం, పంటల భీమా, తదితర ప్రభుత్వ పథకాలు అందజేయడానికి వీలవుతుందని, ఇందుకు ఈ-పంట నమోదు తప్పనిసరి అన్నారు. దీనిని బాధ్యతగా తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ-పంట నమోదులో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. రైతులు ఏ పంటను సాగు చేస్తే అదే పంటను నమోదు చేయాలన్నారు. మరో పంట సాగు చేసినట్లు నమోదు చేస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. కౌలుదారు అనే విషయాన్ని స్పష్టముగా ఈ-పంటలో నమోదు చేయాలని తెలిపారు. రోజుకు వీలైనంత ఎక్కువ పరిధిలో ఈ-పంట నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్న కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.

# జర్నలిస్టులు ఆదర్శంగా నిలవాలి : ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు : జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని రుస్తుం బాద లెప్రసీ కాలనీలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ విలేకరులు కూడా అనేక సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటారని అన్నారు. ఏపీజేడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలోని మంచి చెడులను ప్రజలకు వివరించడమే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన నాకు కూడా మీ అమూల్యమైన సలహాలు, అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇజ్రాయెల్, నాయుడు మారుతీ రావు, సీనియర్ జర్నలిస్టులు సిహెచ్ వెంకటేశ్వరరావు, కేతనేడి పాండురంగారావు, కుమార్, చెరుకూరి రాజేష్, మద్దాల మురళీధర్, రాంబాబు, జనసేన నాయకులు ఆకన చంద్రశేఖర్, బందేల రవీంద్ర, వలవల నాని, గుబ్బల మారాజు, వట్టిప్రోలు సతీష్, మాదం వాసు, ఎలుబండి దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com